ఇరవై సంవత్సరాల అధికారం చేలాయించి రైతులకు తగిన సౌకర్యాలను కలిగించడంలో విఫలమైనా తరతరాలు రైతులపై అదనపు పన్నుల భారాన్ని మోపడం గుర్తుగుర్తిదినా దానాను తగ్గదన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం అలవాటుగా మారింది.

ఇరవై సంవత్సరాలలో కాంగ్రెస్ చేయలేని పని బీహార్ ప్రభుత్వం నాలుగు నెలలలో భూమిశిస్తు రద్దుచేసింది. పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశిస్తున్నాయి ఒక ఎకరా మొత్తం భూమిశిస్తును రద్దుచేస్తుందే ఆంధ్ర ప్రభుత్వం అదనపు భూమిశిస్తును విధింపజేస్తున్నది. ఇప్పుడున్న భూమిశిస్తును రద్దుచేసి అవాయాన్నిబట్టి పన్ను వసూలు చేయమని రైతుసంఘాలు ఎప్పటినుంచో ఆందోళన చేస్తున్నాయి. ఇలాంటి నిర్మాణాత్మకమైన సూచనను యీ రాష్ట్ర ప్రభుత్వగతి రైతులను చిన్నచూపుగాచూస్తు లను వ్యవసాయ కార్మిక సమితులను ఎట్టి వాదించి, కడపు రాజకీయ తొలగించుకుని. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు మొదటివళ్ళ నెల్లూరుజిల్లాకు యివ్వమని కోరిన దక్కు లేదని, అందుకని శిస్తుపెంచాల్సి వచ్చిందని ప్రభుత్వం చెపుతూయున్నది. ఇది పట్టిబూటకమని నిరూపించడమేగాక అనేక ప్రత్యామ్నాయ మార్గాలను ప్రతిపక్షం సూచిస్తూ వస్తున్నాయి.

మన రాష్ట్రానికి యిరువైపక్కలా వున్న ఎంబ కాంగ్రెస్ ప్రభుత్వాలు మధ్యప్రదేశ్ లు కేరళ మొదలగు ప్రభుత్వాలు మద్యనిషేధాన్ని తొలగించి రాబడిని పెంచుకున్నాయి. తనకు చేతగాక పోయినా ప్రక్కవాడిని చూసి నేర్చుకొనే ఇంగిత జ్ఞానం లోపించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అసెంబ్లీలో తనకున్న మెజారిటీని చూచుకొని రైతులపై అదనపు పన్నుల భారాన్ని మోపుటకు కుట్ర పన్నుతుంది. ఈ ప్రభుత్వానికి దాని విధానాలకు వ్యతిరేకంగా విస్తృతమైన నిరవధిక పోరాటాన్ని సాగించవలసినదిగా ప్రజలకు ప్రతిపక్ష పార్టీలు విజ్ఞప్తి చేస్తున్నాయి. గనుక అదనపు భూమిశిస్తు వసూళ్ళకు నిరసనగా సెప్టెంబరు 11 నుండి 18 వ తేదీ వరకు తాలూకా రెవిన్యూ కార్యాలయాల ముందు, గ్రామ చావిళ్ళ ముందు గతములో భూమిశిస్తు వ్యతిరేక సత్యాగ్రహములో పాల్గొన్నట్లు గానే యీనాడు రైతాంగం ఆందోళనలో పాల్గొనవలసిందిగా తాలూకా రైతుసంఘము కోరుతున్నది.

అయ్యప్పరాజు పాలెం బంజరు సాగుదార్ల ఇక్కట్లు

వెంటనే పట్టాలు మంజూరు చేయాలని తాలూకావ్యవసాయకార్మిక సంఘండిమాండ్

కందుకూరు, సెప్టెంబరు 10,

నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా అయ్యప్పరాజు పాలెం బంజరు సాగుదార్లు నివసితమైన యిబ్బందులకు గురిచేయబడుతున్నారని. వారికి వెంటనే పట్టాలు యిచ్చి మార్వాయిల వత్తిడిలు. దౌర్జన్యాలనుండి వారిని వవలసిందిగా కోరుతూ. కందుకూరు తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ కె. నవనారెడ్డి విజ్ఞప్తి చేశారు

ఆయన తన విజ్ఞప్తిలో యింకా యీ విధంగా తెలియ జేశారు.

"గవర్నమెంటువారు ఇప్పటికి సుమారు నాలుగైదు సంవత్సరములక్రితం సుమారు 60, 70 ఎకరములు బంజరు భూమిని అయ్యప్పరాజుపాలెంలో 30 వ్యవసాయ కార్మిక కుటుంబాలకు గాను అనుమతి ఇచ్చినారు. పై భూమిని వ్యవసాయ కార్మికులు సాగుచేసుకొనుచుండగా లోగా అనేక ఇబ్బందులు పెట్టి ఆ భూములలోనివంటి కార్మికులకు దక్కకుండా చేయబడుతున్నది. ఈ సంవత్సరము అనగా 1967 వ సంవత్సరము గవర్నమెంటు తరపున అనుమతిచ్చి. వారికి (వ్యవసాయకార్మికులకు) స్వాధీనపరచివేయగారు. ఈ సంవత్సరము జొన్న పైరు వెసినారు. అందులో 10 ఎకరములు భూమి (1) గుట్టపల్లి వెంకటయ్యమ్మ (2) గుట్టపల్లి వెంకటేశ్వర్లు. (3) పంచాయితీ బోర్డువారికి ఎనిమిదు గంగవరపు నరసింహం - లు, భూస్వాములు వడ్డీ వ్యాపారస్తులు కూడా (1) గడ్డం నరసయ్య (2) గడ్డం వెంకటనరసయ్య అను హరిజనులకు పై 10 ఎకరముల బంజరు భూమి దక్కకుండా చేయవలసినదని కావలి మున్సిఫ్ కోర్టులో అప్పీలు చేసి పై వ్యవసాయ కార్మికులను కోర్టు చుట్టూ త్రిప్పి నానాయిబ్బందులు పెట్టుచున్నారు. అప్పీలు మెంటు చట్ట ప్రకారము కోర్టువారు కమిషనర్ వారైనప్పటికీ వ్యవసాయ కార్మికులకు ఎట్టి లాభము యిచ్చి వారిని భూస్వాముల వత్తిడి, వొత్తిళ్ళనుండి తప్పించమని తాలూకా వ్యవసాయ కార్మిక సంఘము కోరుచున్నది."

కొత్తగూడెంలో విద్యుదాఘాతంవల్ల ఒకరి మరణం

కొత్తగూడెం, సెప్టెంబరు 11

ఈనెల 4 తేదీరాత్రి సుమారు 2:3 గంటల సమయంలో కొత్తగూడెంలోనేనం, 5 ఇంక్లయిన్ వద్ద దాదాపు 24 సంవత్సరములు వయస్సు గల ఒక గుర్తుతెలియని వ్యక్తి అద్భుత యున్నటువంటి ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ఘాతం వల్ల వెంటనే మరణించాడు.

బహుశా రాని తీగల దొంగతనం చేయబోయి యుండవచ్చునని, అందులోయున్న విద్యుత్ఎల్ల మరణించి యుండవచ్చని యిక్కడి ప్రజలు భావించుచున్నారు.

పొనుగోడు గ్రామ కమ్యూనిస్టుశాఖ మహాసభ

పాండురంగయ్యను హత్య చేయించిన రామిరెడ్డిని అరెస్టు చేయాలని డిమాండ్

హుజూరునగరు, సెప్టెంబరు 4

పొనుగోడు గ్రామ కమ్యూనిస్టుపార్టీశాఖ మహాసభ సెప్టెంబరు 3 వ తేదీన శ్రీ బాల్తి వీరయ్య అధ్యక్షతన జరిగింది. గ్రామంలోని 31 మంది పార్టీ సభ్యులకుగాను 26 మంది ఈ మహాసభలో పాల్గొన్నారు.

గతనెల 11వ తేదీన ఎర్రెడ్డిగూడెం గ్రామ భూస్వామి, కందుల రామిరెడ్డి మనుచేత దారుణంగా హత్యచేయబడిన, ఆ గ్రామ కమ్యూనిస్టుపార్టీ శాఖకార్యదర్శి కామ్రేడ్ పాండురంగానికి సంతాపసూచకంగా సభ్యులంతా రెండునిమిషాలు లేచి మౌనంగానిల్చొని తమ విచారాన్ని ప్రకటించారు. దుఃఖసాగరంలో మునిగిఉన్న వారికుటుంబానికి తమగాఢ మైన సానుభూతిని తెలియచేస్తూ ఒకతీర్మానం ఆమోదింపబడింది. ఈ కేసును సమర్థవంతంగా నడుపుటకు పోలీసులు ఇంతవరకుతగిన చర్యలు తీసికొననందుకు పోలీసుశాఖపైకి తీవ్రంగా ఖండిస్తూ వెంటనే తగిన చర్యలుతీసికొని ఈ హత్యకు ప్రధాన సూత్రధారియైన కందుల రామిరెడ్డి, అతని అనుచరులను వెంటనే అరెస్టుచేయాలని ఈ మహాసభ డిమాండ్ చేసింది.

జిల్లాకార్యవర్గసభ్యులు, తాలూకాసెక్రటేరియట్ సభ్యులైన శ్రీ ఏ రాంకో శేఖరరావు ప్రత్యేక ఆహ్వానితులుగా మహాసభలోపాల్గొని దేశంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిపై వివరించారు.

ఆ తర్వాత గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ శాఖను బలపర్చుకొనుటకు తీసుకోవలసిన కార్యక్రమాన్ని గురించి ప్రజాసంఘాల గురించి చలువు సభ్యులు ప్రసంగించారు. తాలూకా కమిటీ సభ్యులు గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ అనుమాల లింగయ్య, తాలూకా వ్యవసాయకూలి సంఘ అధ్యక్షులు శ్రీ అంజిలిరామయ్య, శ్రీగోసగాని ఎట్టయ్య, మొదలగువారు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తదనంతరం ఈ క్రింది సభ్యులు గ్రామశాఖకు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు.

శ్రీ అంజిలిరామయ్య కార్యదర్శి, శ్రీ గోసగాని ఎట్టయ్య సహాయ కార్యదర్శి శ్రీ సుందరి నారాయణ శ్రీ ప్రతి కంటం వెంకట్రాజు, శ్రీ బాల్తి వీరయ్య శ్రీ అందె సోమయ్య, శ్రీ బోడ అప్పయ్య, సభ్యులుగా ఎన్నికైనారు. శ్రీ బోడ అప్పయ్య కన్వీనరుగా 5 గురు సభ్యులతో స్థానిక సంఘ ప్రాకృను, శ్రీ ప్రతి కంటం వెంకట్రాజు కన్వీనరుగా 5 గురు సభ్యులతో వ్యవసాయ కూలీసంఘ ప్రాకృను శ్రీ గోసగాని ఎట్టయ్య కన్వీనరుగా 5గురుతో యువజన సంఘ ప్రాకృను, కమిటీలు కూడా ఏకగ్రీవముగా ఎన్నుకోబడినవి. 5 గురు స్త్రీలకు క్యాండిడేట్ సభ్యత్వాన్ని ఇవ్వటానికి అంగీకరిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

భోగిరెడ్డిపల్లె కమ్యూనిస్టు శాఖ సమావేశం

భోగిరెడ్డిపల్లె, సెప్టెంబరు 10

దివితాలూకా భోగిరెడ్డిపల్లె గ్రామ కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశం ది 3-9-67 న జరిగినది. శాఖ కార్యదర్శిగా శ్రీ భూపతి నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

మాజేరు కమ్యూనిస్టు శాఖ సమావేశం

మాజేరు, సెప్టెంబర్ 10

దివితాలూకా, మాజేరు గ్రామ కమ్యూనిస్టు పార్టీ శాఖ సమావేశం, ఈ నెల 4 వ తేదీన జరిగింది. శ్రీ కొల్లి వర నరసింహారావు, కార్యదర్శిగాను, శ్రీ మాదవర పు అచ్యుతరామకృష్ణారావు సహాయకార్యదర్శిగా ఎన్నికైనారు.

గ్వాలియర్‌లో ప్రపంచ మహిళా మహాసభ

నవంబర్ 18,19,20 తేదీలలో

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

రాజస్థాన్‌లోని గ్వాలియర్‌లో 1967 నవంబరు 18,19,20 తేదీలలో వీరాంగన లక్ష్మీబాయి సుమకుల్‌కారి ఆధ్వర్యం క్రింద ప్రపంచ మహిళా మహాసభ జరుగుతుందని కన్వీనరు శ్రీమతి నిర్మలా ఆచార్ ప్రకటించారు. ప్రపంచ శాంతి స్థాపనను అనుసరించి వలసిన కర్తవ్యాలపై చర్చించేందుకు ఈ సభ జరుగుతోంది.

ప్రపంచంలోని వివిధ దేశాల ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారు. అందరు ప్రతినిధులకు, పరిశీలకులకు, అతిథులకు ఉచిత భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యబడ్డాయి.

వివిధ మహిళా సంఘాలు, సంస్థలు మహాసభలో పాల్గొనవచ్చును. ఆహ్వాన సంఘ సభ్యులుగా చేరడానికి సభ్యత్వ రుసుం రెండుంబాలి.

కాళ్ళకూరుగ్రామ పంచాయతీరోడ్లలో సర్పంచ్ సంభకోణం

ఏలూరు, సెప్టెంబరు 2

పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు తాలూకా కాళ్ళకూరు గ్రామ సర్పంచ్ శ్రీ దండు సత్యనారాయణరాజు పంచాయితీలోని రోడ్లు వేయుటలో, పాల సంభకోణం చేస్తున్నారని గ్రామస్థులు తెలుపుచున్నారు. శ్రీ గాదిరాజు కృష్ణంరాజు, శ్రీ వెమ్మెత్త జగ్గరాజు పై అధికారులకు తెలియజేసారు. గ్రామస్థులు ఇచ్చిన ఆధారాలతో పరిషత్ సూపర్‌వైజర్, శ్రీనివాసమూర్తి, సమితి సూపర్‌వైజర్, శ్రీ దీక్షితులువచ్చి పంచాయితీ ప్రెసిడెంటు వేస్తున్న రోడ్ల నిర్మాణాన్ని నిలుపుదల చేసినారు.

గ్రామంలో మట్టిరోడ్లు వేయుటలో గూడా ప్రక్కన నైదుకాల్వలు త్రవ్వి ఆ మట్టిని రోడ్లపైనవేసి, మట్టివేసినట్లుగా అప్రూవల్‌కి పంచాయితీలో తీర్మానాన్నిప్రవేశపెట్టారు. దానిని పంచాయితీ మెంబర్లు వ్యతిరేకించినారు. నైదుకాల్వలకు ప్రత్యేకంగా కి వందల యిస్తాను, ఇప్పు అయినట్లుగా అప్రూవల్‌కి పంచాయితీలో తీర్మానాన్ని

కేంద్ర ఉద్యోగుల కొత్త డి.ఏ. వివరాలు

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

గజేంద్రగాడ్గిల్ కమిటీ సిఫారసుల ప్రకారం పెంచుతున్నట్లు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు తెల్పించాలన్న నిర్ణయాన్ని కేంద్రం నేడు ప్రకటించింది. ఫిబ్రవరి 1 నుండి ఆగస్టు 31 వరకు తెల్పించవలసిన డి.ఏ. బకాయిని ప్రాంతెంట్ పంపులో డిపాజిట్ చేస్తారు

గజేంద్ర గాడ్గిల్ వేతనసంఘం సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వోద్యోగులకు 1967 ఫిబ్రవరి 1 నుండి, 1967 జూన్ 1 నుండి యీ క్రింది విధంగా కరువు భత్యం పెంచడానికి భారత ప్రభుత్వం నిర్ణయించింది

నెలసరి వేతనం	ప్రస్తుతం యిస్తున్న కరువు భత్యం	నెలసరి కరువుభత్యం 1967 ఫిబ్రవరి 1 నుండి	1967 జూన్ 1 నుండి
రు. 110/= లోపు	రు. 47	రు. 53	రు. 59
రు. 110 పైన 150 లోపు	70	77	84
రు. 150 పైన రు. 210 లోపు	90	98	106
రు. 210 పైన రు. 400 లోపు	110	119	128
రు. 400 పైన రు. 441 వరకు	120	130	140

1967 ఫిబ్రవరి 1 నుండి 1967 ఆగస్టు 31 వరకు కరువుభత్యం పెంచడం వలితంగా యివ్వవలసిన బకాయి మొత్తాన్ని 1968 మార్చి 31 వరకు ప్రావిడెంటులో డిపాజిట్ చేస్తారు.

వార్షికీకరణ యింతవరకు రేట్ల ప్రకారం కరువుభత్యం నగదురూపంలో 1967 సెప్టెంబరు 1 నుండి యివ్వబడుతుంది.

కనిష్ట వేతనం రు. 110/-లకు లోపు సంపాదించే గ్రూపు వారికి ప్రస్తుతం యివ్వబడుతున్న రు. 47/- లు కాక, అదనంగా రు. 12/-లు పెంచుకుంటే, ఎక్కువ వేతనం రు. 400/- అంతకుపైన రు 441 వరకు సంపాదించేవారికి ప్రస్తుతం యివ్వబడుతున్న కరువు భత్యం రు. 120/-లు కాకుండా దానికి రు. 20/- లు అదనంగా యిడతారు.

ప్రభుత్వానికి, ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సమితి మధ్యవున్న అవగాహనకు అనుగుణంగానే పైప్రకటన చేయబడింది. ఇదే సందర్భంలో యీ నేల జరగవలసిన సమ్మెను పై అవగాహన దృష్ట్యా సంయుక్త కార్యాచరణ సమితి ఉపసంహరించుకుంది

బోధనా భాషగా ప్రాంతీయ భాషలు

విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ల సమావేశంలో స్థూలంగా ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా చేస్తున్నందుకు నేడిక్కడ జరిగిన వివిధ విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్ల సమావేశం స్థూలంగా తన అంగీకారాన్ని తెలియజేసింది. కాని, అట్టి మార్పును ప్రవేశపెట్టడంలో మొదటిగా ప్రవర్తించాలని కూడా తెలియజేసింది.

ప్రాంతీయ భాషలను బోధన భాషలుగా ప్రవేశపెట్టడంలో పాటు, ప్రతి విద్యార్థి ఇంగ్లీషు, హిందీలలో పుస్తకాలు చదవడం, వ్యాసాలను అవగాహన చేసుకోగలిగి వుండడం అవసరమని అవగాహన ఏర్పడిందని కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ కృపాల్ అధ్యక్షోపన్యాసంలో తెలియజేశారు.

బోర్డు గ్రాంట్స్ కమిటీ, పరిశోధక దళాలలోను, వైద్యం, న్యాయశాస్త్రంలాంటి వృత్తి విద్యల విషయంలోను బోధనా భాషగా యింగ్లీషును కొనసాగించాలని కొంతమంది వైస్ ఛాన్సలర్లు చెప్పినట్లు తెలుస్తోంది.

విశ్వవిద్యాలయాలలో బోధన భాషలుగా ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టమన్నదాన్ని వైస్ ఛాన్సలర్లను సంప్రతించాలని చాలా మంది వ్యక్తపరచడంతో వారు సంతృప్తి ప్రకటించారు.

పాకశాల స్థాయిలో త్రిభాషా ఫార్ములాను రాష్ట్రీయ ప్రభుత్వాలు తీసుకోగా అలాగే మనం నేడు తృప్తిగా ప్రాంతీయ భాషలను బోధన భాషగా ప్రవేశపెట్టడాన్ని వైస్ ఛాన్సలర్లు సమర్థించారు

వాషింగ్టన్‌లో మురార్జీ భిక్షాటన ప్రారంభం

తొలుత ప్రపంచ బ్యాంకు అధ్యక్షులకి నివేదన

వాషింగ్టన్, సెప్టెంబరు 11

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ నేడిక్కడి ప్రపంచబ్యాంకు అధ్యక్షులు జార్జ్ డి. వుడ్‌తో తర్వాత ప్రారంభించారు

శ్రీ మొరార్జీ భారతదేశ ఆర్థిక పరిస్థితిని జార్జ్ డి. వుడ్‌కు వివరించారు. దేశంలో ప్రారంభమైన ఆర్థిక తిరోగమనాన్ని నివారించడానికి భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన ప్రపంచబ్యాంకు అధ్యక్షులకి వివరించారు.

మురార్జీ మనుష్యుతున్న తర్వాత పరిణామంగా కొత్త ఆర్థిక సహాయ ఒప్పందాలేవీ జరగలేదని ప్రపంచ బ్యాంకు ప్రతినిధి ప్రకటించారు.

ముందు నేడు అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్‌తో కూడా చర్చలు జరపనున్నారు.

డీన్ రస్క్‌తో వేశాయి చర్చ

వాషింగ్టన్, సెప్టెంబరు 11

భారత ఉపప్రధాని, ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడిక్కడి అమెరికా విదేశాంగ కార్యదర్శి డీన్ రస్క్‌ను కలుసుకొని 70 నిమిషాలపాటు చర్చలు జరిపారు.

సమావేశానంతరం తాను పలువ విషయాలపై చర్చించి భావాలను ఆర్థం చేసుకొన్నానని ఆయన తెలిపారు. సిక్కిం పరిస్థితులపై కూడా భారత సైన్యాల మధ్య జరిగిన ఎదురుకాల్పులను గూర్చి ప్రస్తావించినట్లు ఈ విషయంపై తన వద్ద సమాచారమేమీ లేదని ఆయన తెలిపారు.

జి. శివయ్య వివరణ

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

పథకం సంయుక్త ఎక్కడయినా పొరపాటు జరిగితే దానికి సవిద్దవలసిన బాధ్యత ప్రభుత్వానిదని, ఉద్యోగులను గాక కలగకుండా చూస్తామని ఆయన హామీయిచ్చారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి మీటింగు సభ్యుల పరిస్థితి ఎలాగుందనిన్నట్టు ఉద్యోగులకు తగిన సలహాలను ఇవ్వడమను ప్రయత్నం తప్పక చేయనున్నట్టు తన్నందని చెప్పుకున్నారు

అంతకుముందు డి యస్. ఉపాధ్యాయులు శ్రీ డి. రిల్లు సభాపతి చర్యను యుగిలూ ధరలను అమలు చేయాలని వాదించారు ధరల పెరుగుదలకు సమర్థవంతంగా అదుపు చేయుటద్వారా ప్రభుత్వం విశ్వాసాన్ని కలుగచేయాలన్నారు. నూతన వేతన స్కేళ్ళను సరిగ్గా అమలుచేయడమను ఉద్యోగుల సంస్థల ప్రతినిధులతో నేరుగా చర్చలు జరపాలని కోరారు

అంతకుముందు ఇంకా శ్రీ ఎలు అన్నదాత మాధవరావు (జనసంఘ్), ఆర్. సత్యనారాయణరాజు (మార్క్సిస్టు) తులాబండల నాగేశ్వరరావు (సం. పీ.) రాజారావు, జి మార్కండేయ నారాయణ (కాంగ్రెసు) హెచ్. యు. సంతోష్ వై. వెంకటరావు, సి. హెచ్. సత్యనారాయణ (పి. యస్) ఎల్లాన్ సలాఉద్దీన్ ఒబేసీ (జనతా) సి పి. తె. రావు (ఇండి) కార్డర్, టి. యస్ మూర్తి (పి డి. ఎ) రత్నప్రభుత్వ (పి. యస్) శ్రీమతి కె. లక్ష్మీశ్వరమ్మ (రిపబ్లికన్) చర్చలో పాల్గొన్నారు. వారిపాపు అందరూ పథకసంబంధ సిఫారసులను విమర్శించారు. విద్యార్థులకు రక్షణ చేయవలసిన అవసరాన్ని కొందరు వక్కాణించారు.

సెప్టెంబర్ 15 'అసెంబ్లీ చలో'

అఖిలపక్ష కమిటీ నిర్ణయాలు

హైదరాబాద్, సెప్టెంబరు 10

సెప్టెంబరు 15 న ప్రారంభం కలిగిన ఆందోళనను సంతరించి అఖిలపక్ష కార్యాచరణ సంఘ పారదర్శ సంఘం నేడు సమావేశమై కొన్ని నిర్ణయాలు చేసింది.

హైదరాబాద్ పట్టణ అఖిలపక్ష కార్యవర్గం శ్రీ కే. ఎల్. నరసింహం (కమ్యూ) కన్వీనరుగా శ్రీయుతులు పి. లక్ష్మీనాథ్ (మార్క్సిస్టు) బాకారి కాశుద్దీన్ ఖాజీ సలీమ్ (జనతా), గంగాధర్ కర్వాడ్ (జనసంఘ్), శ్రీయుత జి. తుక్కారెడ్డి (రిపబ్లికన్)లు సభ్యులుగా ఏర్పడినారు

సెప్టెంబరు 15 న 'చలో అసెంబ్లీ' ఆందోళనను జరపటానికి కార్యవర్గం నిర్ణయించింది.

ఆహార ధాన్యాల ధరల పెరుగుదలకు రిటెంచ్‌మెంట్ హెచ్చింపును, బోనస్ పెంపును బదలగల్లా నిబంధనను అస్తవ్యస్తులను హెచ్చింపనుడును నిరసనగా ప్రభుత్వంపై అభిప్రాయాన్ని ప్రకటించడానికి ఈ ఆందోళన ఉద్దేశం కలిగిందని శ్రీ నరసింహం తెలియజేస్తారు.

పట్టణ నగరాల్లో వరుసగా బహిరంగ సభలు యేర్పాటు చేయబడుతున్నవని ఆయన తెలిపారు.

సెప్టెంబరు 12న ఆదివారం పేరం జరగబోయే సాయంత్రం 5 గంటలకు బహిరంగసభలు జరుగనున్నాయి.

13 వ తేదీన కైరతాబాద్‌లో సాయంత్రం 7 గంటలకు, సెప్టెంబరు 14 న సాయంత్రం 5 గంటలకు అక్కడే, 7 గంటలకు సికింద్రాబాద్ అంబేద్కర్ విగ్రహం వద్దనూ బహిరంగసభలు జరుగుతాయి

చంద్రగోళంపై రసాయనిక పరీక్షలు

అమెరికన్ సర్వేయర్ నౌక ప్రారంభించినట్టు వార్త

కేప్‌కెన్నెడీ, సెప్టెంబరు 11

చంద్రమండలంపై సురక్షితంగా దిగిన అమెరికన్ సర్వేయర్-5 అంతరిక్ష నౌక చంద్రగోళంపై రసాయనిక పరీక్షలు ప్రారంభించినట్టు నేడిక్కడ అమెరికన్ అధికారులు ప్రకటించారు.

ఎలాంటి పదార్థంతో చంద్రగోళం నిండిందో తెలుసుకోవడానికి మార్గపు యుక్తులుగా చేస్తున్న ప్రయత్నం వీరికో సవాలుకు కావచ్చు.

ఈ రసాయనిక పరీక్షలలో చంద్రమండలంలోని పదార్థాల స్వభావం వెల్లడి కాగలదు.

119 మంది అమెరికన్ సైనికుల తుడిచివేత

వియత్నాంలో బలాల వీరోచిత చర్య

సైగాన్ సెప్టెంబరు 10

దక్షిణ వియత్నామ్‌లో గత రాత్రి అమెరికన్ నావికా సైనికులకు దక్షిణ వియత్నామ్ జాతీయ విమోచన సైన్యానికి మధ్య 6 గంటలపాటు జరిగిన తీవ్ర పోరాటంలో మొత్తం 119 మంది అమెరికన్ సైనికులు చనిపోవడంగాని, గాయపడడంగాని జరిగిందని అమెరికన్ సైనిక ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు

అమెరికాలో పౌరహక్కుల ప్రదర్శకుల దీక్ష

మరుసగా 14 రాత్రులు ప్రదర్శనలు

మిల్వాకీ (విస్కాన్సిన్) సెప్టెంబరు 11

అమెరికాలో విస్కాన్సిన్ రాష్ట్రంలోని మిల్వాకీ పట్టణంలో గడచిన 2 వేలమంది పౌరహక్కుల ప్రదర్శకులు వరుసగా 14వ రాత్రి శ్వేతకాయులు నివసించే ప్రాంతంలో ప్రదర్శనలు జరిపారు.

దేవరకొండలో రైతు ప్రదర్శన

(1 వ పేజీ తరువాయి)

రెడ్డి ప్రసంగిస్తూ ఉపకోష్ట తీర్పు నమస్కరించి ప్రభుత్వం రైతాంగం నుండి 1962 నుండి వసూలుచేసిన అదనపు భూమి శిస్తును తిరిగి చెల్లించనుందా ఎగనీసేందుకు ప్రయత్నిస్తున్నదని ఆయన అన్నారు

కాంగ్రెస్‌వారుకు నైతిక తీ అర్హత లేదు నిజంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారని అన్నారు రిటెంచ్‌మెంటులనంటే దివాళాకోరు విధానాలను అమలు పరుస్తున్న ప్రభుత్వ పక్షాన్ని ఆయన గర్హించారు

భూమిశిస్తు హెచ్చింపు మొదలైన ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 15 వ తేదీన హైదరాబాద్‌లో అసెంబ్లీ భవనం ఎదుట వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యాన జరిగే ప్రజా ప్రదర్శనలో పాల్గొనవలసిందిగా బహిరంగ సభలో నాయకులు తాలూకా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

నేటి ప్రజా ప్రదర్శనలో పాల్గొన్న ప్రజలకు, కార్మికులకు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ రామకర్ణ అభినందనలు తెలుపుతూ కమిటీ అంటోంది కార్యక్రమంలో ప్రజాంగం, వ్యవసాయ కార్మికులు బలంగా పాల్గొనాలని కోరారు

తణుకులో వెయ్యిమందితో ప్రదర్శన

(విశాలాంధ్ర విలేకరి)

తణుకు, సెప్టెంబరు 11

తణుకులో నేడు తాలూకా కమ్యూనిస్టు సమితి తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 1000 మంది ప్రజలతో అధిక ధరల వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

రేపరేపలాడే అరుణ పతాకాలను చేబూని పేలు కంఠాలు ఒక్క మాటగా కంట్రోలు ధరలకే నియ్యండి సరకులనీయండి; అధిక ధరలు తగ్గించాలి, తంబాలు భూములను ఇళ్ళస్థలాలకు పట్టాలు జారీ చేయాలి అంటూ నినదించగా తణుకు పట్టణం వీధులన్నీ మోగిపోయాయి.

30 గ్రామాలనుండి వచ్చిన ప్రజలు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు

5300 సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దారుకు, ఎ. సి. ఓ. కు సమర్పించారు ప్రభుత్వం నిర్ణయించిన 78 పైసలకే నియ్యం గా మారలో అమ్మకపరచటం మానాలని, తణుకు తాలూకానుండి లారీలలో, సైకిళ్ళపై ఇతర ప్రాంతాలకు అమ్మబడుతున్న నియ్యం రవాణాను అరికట్టాలని అనుమతి కోరారు

అన్ని షాపులలోను కంట్రోలు ధరలకే నియ్యం అమ్మబడుట చూస్తామని, దానికి విరుద్ధంగా ప్రవర్తించిన షాపు యజమానులపై చెప్పులు రద్దు చేస్తామని తహశీల్దారు, ఏ. పి. ఓ. లు ప్రదర్శనలకు వాగ్దానం చేశారు. నియ్యం దొంగ రవాణాను అరికట్టగా నిరసనను గాను వారు యిచ్చారు.

అనంతరం కార్యకర్తలంతా తీసుకొని అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ నరసింహ సత్యనారాయణ, శ్రీ రోశయ్య అధ్యక్షుడు అధిక ధరలవల్ల ప్రజలు పడుతున్న బాధలను వివరించి ధరలు తగ్గించడానికి ప్రజలు ఈ ఉద్యమం నడుపవలసిన అవసరం గురించి ప్రసంగించారు

గుంటూరులో వ్యవసాయ కార్మిక ప్రదర్శన

గుంటూరు జిల్లాలో వ్యవసాయ కార్మిక సంఘ ఆధ్వర్యాన 21 గ్రామాలకు చెందిన

(మిగతా 2 వ పేజీలో)

భరత్‌పూర్ - జైపూర్ రోడ్డు మూసివేత

జైపూర్, సెప్టెంబరు 11

రాజస్థాన్‌లోని భరత్‌పూర్ పట్టణాన్ని మరుసటి రోజుకంటే ఇక్కడ నగరానికి కోసం భరత్‌పూర్ ముద్రాలు మధ్య జాతీయ రహదారిని మూసివేశారు.

హర్యానాలో కొత్త పార్టీ

చండీగఢ్ సెప్టెంబరు 11

హర్యానా పాలకపార్టీ అయిన సంయుక్త దళంలో 30 మంది జనసంఘేతర సభ్యులలో 29 మంది "విశాల్ హర్యానా పార్టీ" అనే ఒక ప్రత్యేక రాజకీయ పార్టీని నేడు స్థాపించారు.

సంయుక్త దళ్ 17 మంది సభ్యులతో ఏర్పడిన నవీన భారతీయ పార్టీకి దాని అధ్యక్షులు, ఆరోగ్య మంత్రి మహావీర్ త్యాగీ కన్వీనరుగా దాన్ని విశాల్ హర్యానా పార్టీగా కలిసివేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ రావు బీరేంద్రసింగ్ వద్దకా విలేకరులకు చెప్పారు. ఆయన తన కొత్త పార్టీకి అధ్యక్షులు ఇద్దరిలో ఇద్దరు స్వతంత్రులు కాని సభ్యులుకూడా చేరారు

రేపటికల్ పార్టీ టికెట్టుపై ఎన్నికైన శ్రీ రాంప్రసాద్ కొత్తపార్టీలో చేరలేదు అయినప్పటికీ ఆయన, ఆయన పార్టీ సంయుక్త దళ్ ప్రభుత్వాన్ని బలపరుస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు.

బీహార్‌లో రైతుల వీరోచిత చర్య

భూస్వాములను ప్రతిఘటించి పంటను కాపాడుకొన్న ఉదంతం

కతిహార్ సెప్టెంబరు 11

బీహార్‌లో పూర్ణియా జిల్లా కతిహార్ సబ్‌డివిజన్‌లోని నవాబ్‌గంజ్ గ్రామంలో 1000 మందికాలు పూర్ణియాల ఎదురుగా ఐక్యంగా ప్రతిఘటించి, 500 ఎకరాలలో తాము కష్టించి, ఎండించిన మొక్క జొన్న పంటను రక్షించుకొన్నారు.

ఈమధ్యన గతకొద్దిరోజుల క్రితం జరిగింది "కాలువాడలు కష్టపడినదంతా దక్కవలసిందే కాలువాడే" అని నినాదాలిస్తూ వారు పైకెగసి కోరారు.

ఈ సందర్భంలో పోలీసులు ఇద్దరు మహిళలు నాయకులను అరెస్టు చేశారు.

నానక్‌సాగర్ ఇంజనీర్ల పత్రాలు పోలీసుల స్వాధీనం

లక్నో, సెప్టెంబరు 11

నానక్‌సాగర్‌డామ్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్లకు చెందిన పత్రాలన్నింటిని నేడు పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు

ముగురు సమ్మెలతోకూడిన చర్యాశక్తి సంఘాన్ని నిర్వహిస్తూ ఎవరు కార్యాశక్తి సర్వంగా జరుగడానికి వీలుగా తమదర్శనైకాన బడినదని రాష్ట్రమంత్రి సంతకం ప్రకటించారు.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

రామనాథపురం సరిహద్దు ప్రాంతంలో సైనికులు చేసుకున్నట్టు కాల్పులు కొనసాగిస్తున్నట్టు పోలీసు కాల్పులు జరగకుండా నివారించడానికి ఇరుపక్షాల మధ్య జరిగిన సమావేశం తెలుపుతున్నది.

న్యూఢిల్లీ, సెప్టెంబరు 11

సిక్కిమ్ సరిహద్దులలోని నాథూలా ప్రాంతంలో చైనా సైనికులు పిరంగులతోను భారీ కుపాకులతోను నేడు మన భారత సైనికులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో కొందరు భారతీయ సైనికులు మరణించారు. అనేకులు గాయపడ్డారు.

ఈ కాల్పులు నేటి సాయంత్రం వరకు కొనసాగుతూనే వున్నవని ఢిల్లీలో సైనిక శాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఆత్మరక్షణకు భారత సైనికులు జరిపిన ఎదురు కాల్పులు ఫలితంగా చైనా సిక్కిమ్ సరిహద్దులోని నాథూలా ప్రాంతంలోను నేడు మన భారత సైనికులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో కొందరు భారతీయ సైనికులు మరణించారు. అనేకులు గాయపడ్డారు.

ఈ కాల్పులు సాయంత్రం వరకు కొనసాగుతూనే వున్నవని ఢిల్లీలో సైనిక శాఖ ప్రతినిధి ప్రకటించారు.

ఆత్మరక్షణకు భారత సైనికులు జరిపిన ఎదురు కాల్పులు ఫలితంగా చైనా సిక్కిమ్ సరిహద్దులోని నాథూలా ప్రాంతంలో భారత సైనికులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో కొందరు భారతీయ సైనికులు మరణించారు. అనేకులు గాయపడ్డారు.

బొంబాయి నుండి గుజరాత్ వ్యాపారవర్గాల నిష్క్రమణ

శివసేన చర్యల ఫలితంగా

రాజ్‌కోట్, సెప్టెంబరు 10

చాలా సంవత్సరాలుగా బొంబాయిలో స్థిరపడిన కచ్ వ్యాపారులు వారి కుటుంబాలు శివసేన చర్యలపై 'శివసేన' జనబాహుళ్యపు మరాఠాలకు కలిగి కొంకాయి ఎదిరిపెట్టి కచ్ తిరిగి వచ్చి పెద్దఎత్తున వ్యవసాయం ప్రారంభించారని అనుకుంటున్నారు.

దీని పరిణామంగా కచ్‌లో ఒక ముఖ్యమైన అర్థికాలాలోని వారందరు మైన భూముల కరువు విపరీతంగా పెరిగిపోయాయి. చాలా సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాలనుండే వారు బొంబాయికి వెళ్ళారు

కొందరుండి వ్యాపారులు, ప్రముఖులు కూడా కోపం, ప్రయత్నాలు చేస్తున్నారు. కచ్‌లో దాదాపు సూమారుగా తెంపుకుంటుల భూమి వారులేనందా? వుంది దీని ప్రకారం 10 శాతం ఎకరాలు వుంటుంది.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు ఖండన

జంటనగరాల హోటల్ వర్కర్ల యూనియన్ సమావేశంలో

హైదరాబాద్, సెప్టెంబరు 12

నిజాం హైదరాబాద్‌లోని యూనియన్ కార్యాలయంలో జంటనగరాల హోటల్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది. యూనియన్ అధ్యక్షులు శ్రీ సలాం షాహిద్ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు సాంబమూర్తి, జి రాజన్ నాయర్, పేర్‌చాంద్, సుల్తేయుల ప్రసంగించారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ తీర్మానించింది. వేతన సంఘం నివేదికను ప్రచురించవలసిందని నిరసించారు.

జంటనగరాలలో 'బహిరంగ సభలు' ప్రదర్శనలు నిషేధిస్తూ పోలీసు ఉత్తర్వులు జారీ చేయడాన్ని సమావేశం విమర్శించింది

ఆఫ్రికా శిఖరాగ్రసభ ప్రారంభం

ఉమ్మడి సమస్యలకు ఉమ్మడి పరిష్కారాలు

అవసరమని ఇథియోపియా చక్రవర్తి ఉద్బోధ

(క్విన్షాసా, కాంగో) సెప్టెంబరు 12

ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సభ నేడిక్కడ ప్రారంభమైంది. ఈ సభకు మొత్తం 31 రాజ్యాలకు ప్రాతినిధ్యం వుంది 15 దేశాల రాజ్యాధినేతలు, 11 రాజ్యాల మంత్రులు పాల్గొంటున్నారు.

ఆఫ్రికా దేశాలవారు, తమ ఉమ్మడి సమస్యలు, ఉమ్మడి పరిష్కార మార్గాలను అన్వేషించడం అవసరం అని యీ సభను ప్రారంభిస్తూ ఇథియోపియా చక్రవర్తి ఉద్బోధించారు.

నైజీరియా అంతర్యుద్ధానికి తక్షణం ఏకీ ఒక పరిష్కారం చెప్పారు

పన దేశాలను రాజకీయ సంక్షోభం వదిలి పట్టి పీడిస్తున్నది. పలితంగా ఆర్థిక సామాజిక రంగాలలో అభివృద్ధి పథకాలుట్ల కష్ట మాలేకపోయాయి అని ఆయన అన్నారు

'ప్రేమ పక్షులకు' వ్యతిరేకంగా మహాసభ

మహారాష్ట్ర జనతాపక్షం ఆధ్వర్యంలో

పుణా సెప్టెంబరు 11

మాజీ మహారాష్ట్ర 'ప్రేమికులకు' వ్యతిరేకంగా ప్రజాభిప్రాయాన్ని సమీకరించడం కోసం మహారాష్ట్ర జనతా పరిషత్తు ఈ నెల చివరి వారంలో ఒక మహాసభను జరుపనున్నది

ఈ మహాసభకు అధ్యక్షులు జి. సి. సూర్యభాన్ పాండ్రే వ్యవహరిస్తారు. శ్రీ ఎ. కె. గోపాలన్ పి. టి. ఐ విలేకరితో మాట్లాడుతూ వివిధ ప్రజాస్వామిక పార్టీల నాయకులు ఈ మహాసభలో పాల్గొనగలరని తెలియజేశారు ఈ మహాసభ ఏకోజ జరిగేది, ఎక్కడజరిగేది ఇంకా నిర్ణయం కాలేదని ఆయన అన్నారు

దసరాకు అదనంగా చక్కెర

న్యూఢిల్లీ సెప్టెంబరు 11

వచ్చే పండుగల అవసరాలను దృష్టిలో వుంచుకుని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రస్తుతం యిస్తున్న చక్కెర కోటాలకంటే 1.37 లక్షల టన్నులు కొంతగా అదనంగా 20 శాతం చక్కెరను యీ నెల కోటాలో పెంచింది.

నాథులా ఘర్షణ

(1 వ పేజీ తరువాయి)

పరిశీలన జరపాలి

2. పోరాట విరమణ జరిగిన తక్షణం ఉభయ పక్షాల సైనికాధికారులు సమావేశం కావాలి

నేటి సాయంత్రం 2.30 గంటలనుండి నాథులావద్ద సరిహద్దుపై కాల్పులు జరగకుండా నిలిచిపోవునట్లు తాత్కాలిక సమాధానం తెలుపుతున్నది.

తొలి వార్తలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 12

నాథులావద్ద సరిహద్దు ప్రాంతంలో చైనీయులు చేసిన కాల్పులు కొనసాగిస్తున్నట్టు టిబెట్ స్వయంప్రతిపత్తి ప్రదేశ్ ఇన్చార్జి మంత్రి శ్రీ ఎ. కె. కృష్ణమీనన్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

సిలిగుడి రేడియో కేంద్రం నుంచి ప్రసారమైన ఒక గోష్ఠిలో శ్రీ మీనన్ సరిహద్దు ఘర్షణకు బాధ్యులు ఎలా పరిణమించగలరనేది చైనావారి దర్శనపైనే ఆధారపడివుంటుందన్నారు.

ఎదటి వారికి అవమానం, దూరప్రయాణ జరపడం, అంతర్జాతీయ సాంప్రదాయాలు నిరాకరించడం - యిదే చైనా వారి విధానంగా వుందని ఆయన అన్నారు.

అసిమూలోని ఒక పెద్దతేరం, అంతకుముందు సోవియట్ పేర్కొని చెప్పుచూనే దేశం యిలా చేయడంలో పొరపాటు పడ్డారా అని ఆయన అన్నారు.

చైనా వారు భారత దేశంమీద దురాక్రమణ చేశారు; అమెరికా అంతర్జాతీయవాదులు తగాదాలు సృష్టించారు; చివరకు పోప్‌కుటీ యూనియన్‌తో కూడా తగాదాలు తెచ్చుకున్నారు వారుగనక యిలా చేయకుండా వుండినట్లయితే స్వాభావికంగానే అభ్యుదయశీలుల ప్రతి మద్దతు వారిగత బలపడేలా వుండేవుండేది. విదేశాల్లో సమస్యలు చాలా ఉండే వర్తించుకుంటే అని ఆయన చెప్పారు.

అసిమూలోని ఒక పెద్దతేరం, అంతకుముందు సోవియట్ పేర్కొని చెప్పుచూనే దేశం యిలా చేయడంలో పొరపాటు పడ్డారా? అని ఆయన అన్నారు.

చైనా వారు భారత దేశంమీద దురాక్రమణ చేశారు; అమెరికా అంతర్జాతీయవాదులు తగాదాలు సృష్టించారు: చివరకు పోప్‌కుటీ యూనియన్‌తో కూడా తగాదాలు తెచ్చుకున్నారు వారుగనక యిలా చేయకుండా వుండినట్లయితే స్వాభావికంగానే అభ్యుదయశీలుల ప్రతి మద్దతు వారిగత బలపడేలా వుండేవుండేది. విదేశాల్లో సమస్యలు చాలా ఉండే వర్తించుకుంటే అని ఆయన అన్నారు.

భారత్‌పై చైనా కవ్వింపు

కొలంబోలో శ్రీ కృష్ణమీనన్ విమర్శ

కొలంబో, సెప్టెంబరు 12

చైనావారు భారతదేశాన్ని కవ్వించి తగాదాలకు దిగాలని ప్రయత్నించుకున్నారు అని సిక్కిం చైనా సరిహద్దులో జరిగిన సంఘటనలు, మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ వ్యాఖ్యానించారు.

సిలిగుడి రేడియో కేంద్రం నుంచి ప్రసారమైన ఒక గోష్ఠిలో శ్రీ మీనన్ సరిహద్దు ఘర్షణకు బాధ్యులు ఎలా పరిణమించగలరనేది చైనావారి దర్శనపైనే ఆధారపడివుంటుందన్నారు.

ఎదటి వారికి అవమానం, దూరప్రయాణ జరపడం, అంతర్జాతీయ సాంప్రదాయాలు నిరాకరించడం - యిదే చైనా వారి విధానంగా వుందని ఆయన అన్నారు.

అసిమూలోని ఒక పెద్దతేరం, అంతకుముందు సోవియట్ పేర్కొని చెప్పుచూనే దేశం యిలా చేయడంలో పొరపాటు పడ్డారా? అని ఆయన అన్నారు.

చైనా వ

5 వ దక్షిణ పెంటాంగ్యులర్ పోటీలు

ప్రతిభావంతమైన ఆటతో ఆంధ్ర, సింహళంతో డ్రా

ఏ జట్టూ గోల్ చేయని పరిస్థితి

కొలంబో, సెప్టెంబరు 11

కొలంబో నుగదదాస స్టేడియంలో జరుగుతున్న 5 వ దక్షిణ పెంటాంగ్యులర్ ఫుట్ బాల్ పోటీలలో ప్రతిభావంతమైన ఆటను కనబరిచి ఆంధ్ర జట్టు, శక్తివంతమైన సింహళం జట్టును గోల్ చేయలేని స్థితిలో ఉంచి ఆట డ్రా అయ్యేలా చేయగలిగింది ఏ జట్టూ ఒక గోలు మాత్రం చేయలేదు. ఆంధ్రజట్టు ఆట అంతా సింహళజట్టు గోల్ చెయ్యకుండా చెయటంతోనే సరిపోయింది.

ఈ ఆటలో సింహళజట్టు గెలవకపోవటానికి సింహళజట్టులో దెబ్బగొట్టే దొరవలోపించటమే. సింహళ ఆటగాడు ఆమిదాన్‌కు 4 గోల్‌చేసే అవకాశాలు వచ్చాయి. అయినా అతను ఆ అవకాశాల్ని ఉపయోగించుకోలేక పోయాడు. రెండవ ఎక్స్ట్రా నుండి ఆంధ్రజట్టు గోల్‌చేసే ఉద్దేశంతో లేనట్టు కనబడింది. ఒకటి రెండు సార్లు ఆంధ్ర జట్టు గోల్ చేయటానికి ప్రయత్నించినా సింహళ జట్టు ఆటగాళ్ళు అన్వర్ అమీర్, నళిన్ పేరేరా, గోల్‌కీపర్ లియనాల్ పైరిస్‌ల ప్రతిభావంతమైన డిఫెన్సును ఆంధ్ర జట్టు భేదించలేకపోయింది. ఆంధ్ర జట్టు ఆటగాళ్ళు గోల్‌కీపర్ అర్తార్, వెంకట అబ్బగాళ్ళు కరీమ్, అమజాన్‌లు, స్వినాథ్‌లు మంచి డిఫెన్సు చూపించారు.

బెంగుళూరులో టేబుల్ టెన్నిస్ పోటీలు

సెప్టెంబరు 15న ప్రారంభం

బెంగుళూరు, సెప్టెంబరు 11

బెంగుళూరు వై.ఎమ్.సి.ఏ గ్రౌండ్సులో జాతీయ టేబుల్ టెన్నిస్‌పోటీలు సెప్టెంబరు 15 నుండి ప్రారంభ మవుతాయి. దేశంలోని ప్రసిద్ధ ఆటగాళ్ళంతా పాల్గొనగలరు. ఎస్. ఆర్. ఖోడియా జి. ఎ. ఎమ్. సర్వంట్, మీర్ ఖాసిమ్ అలీ మొదలైన ప్రసిద్ధ ఆటగాళ్లు ఈ పోటీలలో పాల్గొంటారు. స్త్రీల పోటీలలో, భారత ఛాంపియన్ టేబుల్ టెన్నిస్ ఆటగత్తె కుమారి ఉషాసుందర్‌రాజ్ స్త్రీల పోటీలలో పాల్గొంటుంది.

పోటీలు సెప్టెంబరు 15 ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయి, దాదాపు 5 వేల మంది ప్రేక్షకులు చూడటానికి వీలుగా ఏర్పాట్లు జరిగాయి. ఈ పోటీ మైసూర్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతాయి.

భారత దేశంచే పోస్ట్ బసులర్ల కొరకు అన్వేషణ

బొంబాయి, సెప్టెంబరు 11

దేశంలోగల పోస్ట్ బసులర్లను అన్వేషించి వారికి మంచి శిక్షణ యిచ్చి, ప్రతిభావంతమైన బసులర్లగా తయారు చేయటానికి తగిన సూచనలను తమ సెప్టెంబరు 10 సుద్రాయి సమావేశం ఏజండాలో చర్చించాలని శిక్షణా సంఘాన్ని భారత క్రికెట్ కంట్రోల్‌బోర్డు కోరింది

భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు ఆర్. ఈరాసీ పెన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్‌లు విజయ్ హజారే గులామ్ అహ్మద్, హేమ్, ఆర్. అధికారులు ఈ కంట్రోల్‌బోర్డులో సభ్యులు. గత సంవత్సరం ఎన్నికయిన ఈ బోర్డు ఇంతవరకూ సమావేశంకాలేదు

ఇంగ్లండులో ఎనిమిదు తన ఎర్పటనలో ఏమీ ప్రతిభ చూపించలేకపోయిన తరువాత జట్టు కెప్టెన్ ఎడిడీకో నాయకత్వంలో క్రికెట్ నిపుణులు మన జట్టును ఫాస్ట్ బవులర్లు అవశ్యకత ఎంతైనా ఉందని ఒక స్థిరమైన అభిప్రాయానికి వచ్చారు.

బాట్మింటన్ పోటీలలో ఆంధ్రుల పరాజయాలు

ఉద్యోగమండల్ (కేరళ) సెప్టెంబరు 11

ఉద్యోగమండల్ (కేరళ)లో జరుగుతున్న దక్షిణ విభాగపు అండర్- రాష్ట్ర షటిల్ బాడ్మింటన్ పోటీలలో ఆంధ్ర ఆటగాళ్ళలో ఎక్కువభాగం ఓడి తరువాత ఓడిపోయారు.

పోటీల వివరాలు ఈ క్రింది విధంగా వున్నాయి. రహీమ్‌తుల్లా కప్పు(పురుషులకు)

ఆంధ్రపై కేరళ విజయం స్కోరు 3.2.

మూడా కప్పు (స్త్రీలకు)

ఆంధ్రపై కేరళ విజయం స్కోరు 2.1

నరాంగ్ కప్పు (జూనియర్లకు)

మద్రాసుపై ఆంధ్రవిజయం స్కోరు2.1

ఇంటర్ అసోసియేషన్ క్రికెట్

మద్రాసు పై మైసూరు విజయం

బెంగుళూరు, సెప్టెంబరు 11

బెంగుళూరులో మైసూరు - మద్రాసు క్రికెట్ జట్లను మధ్య జరుగుతున్న ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ పోటీలో మైసూరు జట్టు నిన్న ఆట మూడవరోజున 6 వికెట్లతో మద్రాసుపై విజయం సాధించింది. మైసూరు జట్టు విజయానికి బి. ఎస్, విజయకుమార్ ప్రతిభావంతమైన మీడియమ్ పేస్‌బవులింగూ, కెప్టెన్ అనంతరామన్, రమణాథ్‌ల బాటింగు తోడ్పడ్డాయి.

మద్రాసు:- మొదటి ఇన్నింగ్సు 306 పరుగులు, రెండవఇన్నింగ్సు 129 పరుగులు.

మైసూర్:- మొదటి ఇన్నింగ్సు 285 పరుగులు రెండవ 9 ఇన్నింగ్సు 4 వికెట్లకు 175 పరుగులు.



సామాన్యులకు విజ్ఞాన శాస్త్రం

1. లోకాంతర యానం	— కార్ల్‌గ్లిన్	238	7-20
2. మీకు తెలుసా	— ఇలిన్ & సెగాల్	—	4-80
3 అణుబాంబు ప్రేలుడు ప్రాంత వ్యాపిత ప్రమాదం	— జూకవ్	150	0-60
4 మనకు విసుడని ధ్వనులు	— కుద్ర్యావ్‌త్సేవ్	160	0-60
5 జంతుశాస్త్రం	— ఎ.వలాడోవ్	350	2-55
6 సోవియట్ యూనియన్‌లో అంటువ్యాధులు అదుపులోనికి తెచ్చుట	— వి. స్టానో	110	0-55
7. చక్కెరపు జగచ్చక్కెరపు	— యస్. నాపిలోవ్	150	0-90

పోస్టేజి అదనం ప్రతులకు.

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజారు, హైద్రాబాద్

ADMARK

ఎస్. ఆర్. ఆర్. కాలేజీపై నెస్సీస్ క్రికెట్ జట్టు విజయం

విజయవాడ, సెప్టెంబరు 11

స్థానిక పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సులో నిన్నజరిగిన ఒక క్రికెట్ పోటీలో ఎస్. ఆర్. ఆర్. అండ్ వి ఆర్ ప్రముఖ కళాశాల జట్టును, నెస్సీస్ అసోసియేషన్ క్రికెట్ జట్టు 8 వికెట్లతో పోరించింది.

ఎస్. ఆర్ ఆర్. కాలేజీ 46 పరుగులు (ఫ్రాంక్ విన్సెంట్ 12) నెస్సీస్ జట్టు 2 వికెట్లకు 50 పరుగులు (డి. వి రావు 25, వి ఎస్.ఆర్. మూర్తి 13 ఆవుటకాలేదు)

రాజమండ్రిలో కీ॥ శే॥ రా॥ రా॥ రావు 4 వ వర్ధంతి సభ

రాజమండ్రి, సెప్టెంబరు 11

రాజమండ్రి కృష్ణారావుపేట యువజన సంఘం ఆధ్వర్యాన మొన్న కీ॥శే॥ గరికపాటి రాజారావు 4 వ వర్ధంతి సభ జరిగింది సభను [illegible] ప్రవచనాచార్య [illegible] శాస్త్రి అధ్యక్షత, [illegible] అధ్యక్షత, [illegible] వహించారు.

శ్రీ కొడాలి లక్ష్మణస్వామి వర్ధంతి సభ గురించి ప్రసంగించారు.

ప్రముఖులు ఆది పట్టాభి, వరదాచార్యులు నందం వి. వి వీరాచారి రామారావు, పెద్ది లెక్కిముత్యాలు, నెమాలిపాత్రాస్వామి ప్రముఖులు రాజారావు జీవిత, ఆదర్శాలను మానవత, వ్యక్తిత్వం, తదితర విషయాలపైవివరంగా ప్రసంగించారు. శ్రీ అప్పారావు వందన సమర్పణ చేశారు

డా॥ రా॥ రా॥ రావు ఓపెన్ ఎయిర్ థియేటర్ ప్రారంభం

గోదావరి పుష్కర ఎగ్జిబిషన్‌లో

రాజమండ్రి, సెప్టెంబర్ 11

గోదావరి పుష్కరం ఎగ్జిబిషన్ స్టేడియం గ్రౌండ్స్‌లో నిర్మించిన ఓపెన్ ఎయిర్ థియేటర్‌కు మొన్న కీ॥ శే॥ డా॥ గరికపాటి రాజారావు పేరు "డా॥ రాజారావు ఓపెన్ ఎయిర్ థియేటర్" అని పేరు పెట్టారు. గుమస్తాల వ్యవస్థానకులు శ్రీ తన్నీరు బుల్లయ్య అధ్యక్షతన దీనికి ప్రారంభోత్సవం జరిగింది.

ప్రఖ్యాత రామాయణ కళా సమితి వ్యవస్థాపకులలో ఒకరయిన శ్రీ మేడూరి వెంకన్న కీ. శే॥ శ్రీ రాజారావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

అధ్యక్షులు శ్రీ బుల్లయ్య ప్రసంగిస్తూ రాజారావు ఒకవ్యక్తికాదనీ, ఆయన ఒక ఉద్యమం అని అన్నారు. శ్రీ రాజారావుపేర ఓపెన్ ఎయిర్ థియేటర్ నిర్మించాలని లోగడ మున్సిపాలిటీ తీర్మానంచేస్తూ ఇంతవరకు అమలుజరుపకపోవడం లోపమేనయం అని అన్నారు. దాని నిర్మాణానికై రాజమండ్రిలోని అందరూ శాయశక్తులా కృషి చేయాలని అన్నారు.

రాజారావు ప్రజాసేవకుడుగా రాజకీయవాదిగా ఆ మోహమైన ఆకర్షణ శక్తితో జీవించాడని, కళాఖండాలకి ఆయన చేసిన సేవ చిరస్మరణీయమైనదని, కానన సత్యుడు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, ప్రసిద్ధ పేకప్ ఆర్టిస్టు శ్రీ కుమారస్వామి ప్రసంగిస్తూ అన్నారు.

రాజమండ్రిలో పుష్కర ఎగ్జిబిషన్ ప్రారంభం

రాజమండ్రి, సెప్టెంబర్ 11

రాజమండ్రిలో గోదావరి పుష్కరమహోత్సవ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేయబడిన ఎగిబిషన్‌కు ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ రామలింగరాజు ఈ నెల 9న ప్రారంభోత్సవం చేశారు దీనిని 'ఏ' గోదావరి ఎగ్జిబిషన్ వారి ఆధ్వర్యాన ఏర్పాటు చేశారు.

ఎగ్జిబిషన్ కార్యదర్శి శ్రీ టి. సుబ్బారావు స్వాగతం చెప్పారు.

మతమౌఢ్యం అత్యంత ప్రమాదకరం

వినోబాజన్మదినసందర్భంగా ప్రధాని ప్రసంగం

న్యూఢిల్లి, సెప్టెంబరు 11

మతాన్ని రాజకీయాలతో ముడిపెట్టారు. ఇతర మతాలను అభిమానించలేనివారు తమ స్వంత మతానికిన్యాయం చేకూర్చలేరు ఎత మౌఢ్యం ఏ రూపంలో ఉన్నా ప్రమాదకరమే, అది దేశ ఐక్యత, ప్రేమ, అహింసలను ప్రళయతో సహా పెల్లగిస్తుంది అని ప్రధాని శ్రీమతిగాంధి అన్నారు.

వినోబాభావేచే స్థాపింపబడ్డ శాంతిసేన శాఖలు దేశమంతటా అన్ని ఎద్దాలయాలకూ వ్యాపింపజేయ్యాల్సిన అవసరం ఉన్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అన్నారు.

వినోబా 73 వ జన్మదినం సందర్భంగా గాంధి మ్యూజియంలో ఢిల్లి సర్వోదయ మండల్ ఏర్పరచిన సభలో ప్రసంగిస్తూ ఆమె పై విధంగా అన్నారు. శ్రీమతి లలితాశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు.

ప్రపంచంలో అహింస నెత్తుర్లిడుతోంది. విద్యార్థుల ఆందోళనలు. ఆరాచకాలూ మిగతా దేశాల్లో పెరిగినవి, వాటి ప్రభావము మన విద్యార్థులపై కూడా పడింది.

ప్రజలలో శాంతి, అహింసా గుణాలు అభివృద్ధి పరచటానికి శాంతి సేన ఉపకరించగలదని ఆమె అన్నారు.

ఐ.ఎల్.టి.డి. వర్కర్స్ యూనియన్లో పిడివాద ముఠా విచ్ఛిన్న చర్యలు

పర్యవసానంగా అనపర్తి, రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీల రద్దు

గుంటూరు, సెప్టెంబరు 12

ఆంధ్రప్రదేశ్ ఐ ఎల్. టి డి. కంపెనీ వర్కర్సు యూనియన్‌కు ద్రోహంచేసి, పోటీయూనియన్‌తో సంబంధాలు పెట్టుకొని, కార్మికుల ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న అనపర్తి, రాజమండ్రి భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీలను ఆంధ్రప్రదేశ్ ఐ. ఎల్ టి డి కంపెనీ వర్కర్సు యూనియన్ కార్యవర్గం రద్దుచేస్తూ తీర్మానించింది

అలాగే యూనియన్ వ్యతిరేక కార్యాకలాపాలలో పాల్గొంటున్న మరికొందరికి ఈ సమావేశం సంజాయిషీ నోటీసు యిచ్చింది

ఆంధ్రప్రదేశ్ ఐ ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ సమావేశం ఈనెల 5, 6 తేదీలలో గుంటూరులో యూనియన్ అధ్యక్షులు శ్రీ తోట్టాపల్లి సత్యనారాయణ అధ్యక్షతన యూనియన్ కార్యాలయంలో జరిగింది

టంగుటూరు, త్రోవగుంట ధీరాల వర్సుపు, చీరకలూరిపేట, గుంటూరు, నందూరు, తాడికొండ, మంగళగిరి, విజయవాడ భద్రాచలం, కొప్పూరు, రాజమండ్రి బ్రాంచీలవారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

త్రోవగుంట మహాసభలు అగస్టు 13 న పాల్గొనకుండా శ్రీ బాలాజీ దాసు వర్గం తాము ముందుగా ఏర్పాటు చేసుకున్న పాను ప్రకారం పోటీ సమావేశాన్ని ఒంగోలులో జరుపుకొని, పోటీ కమిటీని ఎన్నికచేసినవిషయంపై పలువురు సభ్యులు ప్రసంగిస్తూ శ్రీ బాలాజీదాసుముఠా కార్మిక వ్యతిరేక వర్తనను ఖండించారు. ఈ మురాచేస్తున్న విచ్ఛిన్నకర చర్యలను గట్టిగా అరికట్టాలని, "ఆంధ్ర ఎల్. టి. డి. కంపెనీ వర్కర్స్ యూనియన్" పేరుతో కార్మికులను మోసగించాలని చేసే ప్రయత్నాలను నిరసించవలసిందిగాను, కార్మికుల ఐక్యతను కాపాడవలసిందిగాను కోరుతూ తీర్మానించారు

యూనియన్‌కు పోటీగా వ్యవహరిస్తున్న అనపర్తి రాజమండ్రి, భద్రాచలం బ్రాంచి బ్యాంక్ అకౌంట్లను ఆయా బ్రాంచి కమిటీల కార్యదర్శి కోశాధికార్లు ఆపరేట్ చేయకుండా ఆపుచేయుటకు యూనియన్ సధాన కార్యదర్శి తీసుకున్న చర్యను ఆమోదిస్తూ తీర్మానించారు.

అనపర్తి, రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచీలలో లోగడ యేర్పడిన బ్రాంచి కమిటీలు కేంద్ర కార్యవర్గంతో సహకరించకుండా యూనియన్‌కు వ్యతిరేకంగా ఒంగోలులో జరిపిన పోటీ సమావేశంలో పాల్గొని పోటీ యూనియన్‌తో సంబంధం పెట్టుకొని ఎదిచేయ చున్నవి. ఈ చర్య యూనియన్ సభ్యుల, కార్మికుల ప్రయోజనములకు విరుద్ధము. హానికరము గాన, అనపర్తి రాజమండ్రి, భద్రాచలం, చిలకలూరిపేట బ్రాంచి కమిటీలను యూనియన్ నిబంధనావళి 14 వ క్లాజు ప్రకారం రద్దుచేస్తూ తీర్మానించారు.

పై బ్రాంచీలలోని సభ్యుల యొక్క, కార్మికుల యొక్క ప్రయోజనాలను కాపాడుటకు, వారి యిబ్బందులను మేనేజిమెంటు దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుటకు ప్రధాన కార్యదర్శికి, యితర ఆఫీసు బేరర్లకు తగువర్తులు తీసుకొనుటకు అధికారమిస్తూ తీర్మానించారు.

ఎర్రూరు బ్రాంచిలోని శ్రీయుతులు కూరాకుల జోసఫ్, సాధుప్రకాశం వగైరాలు, తాడికొండ బ్రాంచిలోని శ్రీ దానరిగోపయ్య, కొప్పూరు బ్రాంచిలోని శ్రీ టి. జర్మయ్య యూనియన్ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పోటీ యూనియన్‌తో సంబంధం పెట్టుకొని ప్రవర్తించుచున్నందున నిబంధనావళిలోని 8 (ఇ) క్లాజు ప్రకారం వీరిపై ఎందుకు చర్య తీసుకోనరాదో సంజాయిషీని 10 దినములలోపుగా సమర్పించాలని కోరుతూ వారికి నోటీసులు జారీ చేయవలసిందిగా ప్రధాన కార్యదర్శిని ఆదేశిస్తూ తీర్మానించారు.

యూనియన్ ప్రతిపాదించినకోర్కెల ఎడల మేనేజిమెంటు తటస్థవైఖరిని మార్చుకొని సంప్రదింపుల పునఃప్రారంభించుటకు తమ సంసిద్ధతను తెలియజేసిన దృష్ట్యా, దీర్ఘవర్షాల అనంతరం కోర్కెలపై కొన్ని నిర్దిష్టమైన సూచనలు చేయడం అవసరమని కార్యవర్గం అభిప్రాయపడింది. అందుకనుగుణంగా యూనియన్ ఆఫీసు బేరర్లు యీ నెల 6 న మేనేజిమెంటుతో సంప్రదింపులు జరిపారు. తిరిగి అక్టోబరు 4 న సమావేశమై సంప్రదింపులు కొనసాగించుటకు నిర్ణయించారు.

పుష్కర యాత్రికులకు మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి సూచన

ఎలమంచిలి, సెప్టెంబరు 12

గోదావరి పుష్కరాలకు వెళ్లే యాత్రికులు కలరా నిరోధక ఇంజక్షన్లు తీసుకుని ఇంజక్షన్ తీసికున్నట్లు సర్టిఫికేట్ పుచ్చుకొని వెళ్ళవలసినదిగా విజయవాడ మున్సిపల్ హెల్త్ ఆఫీసరు డాక్టర్ ప్రకటనలో పుర ప్రజలను విజ్ఞప్తి చేశారు.

మున్సిపాలిటీ కానిచో యిన్స్పెక్టర్ కార్యాలయాల్నుంచిలోనూ రైల్వేస్టేషన్‌లోనూ, ఇన్‌స్పెక్టర్ల ద్వారా ప్రతిరోజు ఉదయం 7.30 నుండి 11 గంటలవరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటలవరకు ఉచితంగా ఇంజక్షన్లు యివ్వబడతాయి.

ఈ సంవత్సరం జపాన్‌లో ముండు వెండలు

విపరీతమైన ప్రకృతి ఉత్పాతాలు

టోక్యో, సెప్టెంబరు 11

ఈ సంవత్సరం జపాన్‌లో అనేక దశాబ్దాలుగా కనీ వినీ ఎరుగనంతటి ఉధృతంగా ఎండలు కాశాయి. వడదెబ్బవల్ల, యితర ప్రమాదాలవల్ల 2 600 మంది పౌరులు మృతి చెందారు.

ఈ సంవత్సరం జులై, ఆగస్టు మాసాల్లో కూడా ఎండలు విపరీతంగా కాశాయి.

ఈ సంవత్సరం ప్రకృతి ఉత్పాతాలు కూడా దేశంలో విపరీతంగా సంభవించాయి.

జులై 5-9 తేదీలలో వర్షపుజపాన్‌లో కుంభవృష్టి ఎలితంగా 860 మంది మరణించారు

మిజో విద్రోహుల కాల్పులు

శిశువు మృతి నలుగురికి గాయాలు

షిల్లాంగ్, సెప్టెంబరు 11

బర్మా సరిహద్దులో మిజో కొండలలో మిజోవిద్రోహులు జరిపిన కాల్పులమూలంగా శిశువు మరణించింది. నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

గత శుక్రవారం అర్ధరాత్రి దాటాక సుమారు 200 మంది సాయుధులు ఆయుధాలతో వచ్చి ఆ ప్రాంతంలోని ఇండ్లపై నిద్రిస్తున్న పౌరులపై కాల్పులు జరిపారు.

స్థానిక ప్రాథమిక పాఠశాల భవనాన్ని కూడా విద్రోహులు తగులబెట్టారని అధికార ప్రతినిధి నేడు చెప్పారు.

దాదాపు పట్టణంలోని నలభైకుటుంబాలు రక్షణదళాల పహారాపై విద్రోహులు కాల్పులు జరిపారు. మరొక చిన్నవిద్రోహ గుంపు స్థానిక ప్రజలపైకాల్పులుజరిపారు.

సాహిత్యగోష్ఠి

విజయవాడ, సెప్టెంబరు 10

సెప్టెంబరు 9 వ తేదీ శనివారంసాయంత్రం విజయవాడలోని విశాలాంధ్ర ప్రచురణాలయంలో జరిగిన సాహిత్యగోష్ఠిలో శ్రీమతి కె వసుంధరాదేవి "నరక", "పంచుగ బహుమతి" అనే కథలను, అ పురత్నం, కోకిలా మొదలైన పది గేయాలూ పఠించి వినిపించారు.

గోష్ఠి ఆరంభంలో శ్రీ నిడదవోలు మహారాజేశ్వరరావు శ్రీమతి వసుంధరా దేవిని పరిచయంచేస్తూ ఆమె "రాధిక, భగ్నహృదయాలు, రాగోదయం, బాత్ ఏక్‌రాత్కి, మానాన్న" అన్న నవలలనూ, ఎనిమిది 15 కథలనూ, 60 వరకు వ్యాసాలను రేడియో నాటికలను వ్రాశారని చెప్పారు.

గోష్ఠి అంతంలో పోలవరపు శ్రీహరి రావు, సమీక్షకుడు, అంజనేయులు ప్రభృతి సాహితీవేత్తలు కథలపైతమ అభిప్రాయాలను వెల్లడించారు.

వచ్చే శనివారం ప్రఖ్యాత కథకులు 'హావిస్' కథలు చదువుతారని ప్రకటింపబడింది.

బోధనా భాషగా ఇంగ్లీషు

వైద్య కళాశాలలో కొనసాగించాలని మెడికల్ కౌన్సిల్ విజ్ఞప్తి

న్యూఢిల్లి సెప్టెంబరు 11

సంస్థాన భాషలో శాస్త్రీయ సాహిత్యం పూర్తిగా అభివృద్ధిచెంది, ఇంగ్లీషు భాష స్థానాన్ని స్వీకరించేవరకు అన్ని వైద్యకళాశాలలోను బోధనా భాషగా ఇంగ్లీషునే కొనసాగించాలని నిన్న యిక్కడ జరిగిన యిండియన్ మెడికల్ కౌన్సిల్ వార్షిక సమావేశం తీర్మానించింది. వైద్య విద్యలో బోధనా భాషను మార్చడంవల్ల వ్యతిరేకతను తెలియజేసింది.

దేశ వ్యాప్తంగా అండర్‌గ్రాడ్యుయేట్, పోస్టుగ్రాడ్యుయేట్ వైద్య విద్యలో ఒకే విధమైన ప్రమాణాలను నెలకొల్పడానికి ఇంగ్లీషును అవలంబించవలసిన అవసరంపుంధనీ, బోధనలోను, రోగినట్ల తీసుకోవలసిన జాగ్రత్తల విషయంలోను, పరిశోధనలలోను ప్రపంచ సాహిత్యాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేసింది.

కనుపించుటలేదు

అమ్మాయి పేరు దుర్గ వయస్సు 6 సం. చామనచాయ. కోల ముఖం. కనకాంబరం రంగు గౌను తొడుగుకొని వుంది. అబ్బాయి పేరు ఆదినారాయణ. వయస్సు 6 సం. నలుపురంగు వంటిమీద బట్టలులేవు ఇద్దరు కూడా తమ పేరు తల్లితండ్రుల పేరు చెప్పగలరు. 10-9-67 న ఉదయం 8 గంటల నుంచి కనిపించుటలేదు. జాడ తెలిసినవారు అప్పగింత ప్రార్థన.

బాలెన భద్రయ్య.

సన్యాసిరావు మేడవద్ద

సూర్యారావు పేట విజయవాడ-2

అమ్మకము

34 టన్నుల కెపాసిటీ గలిగి 1946 మోడల్ 28 H. P. 6 సిలెండర్లు, పెట్రోల్ యింజను ఒరిజనల్‌బాడీ కాబిన్‌తో ట్యూబులర్‌తోసహా ప్లాట్ బరన్ ఫిటింగ్‌లతో. రన్నింగ్ కండిషన్‌లో G M.C. లారీ అమ్మకమును 30-9-1967 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. అన్ని పని చేయు దినములలోను (ఆదివారం తప్ప) ఉదయం 9 గంటల నుండి సాయంత్రము 5 గంటల వరకు కొత్తగూడెం కాలరీస్‌లోని మా గారేజిలో, బండిని పరిశీలించుకోవచ్చును.

గౌరవ కార్యదర్శి

కొత్తగూడెం కాలరీస్ కన్‌స్యూమర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్

కొత్తగూడెం కాలరీస్ - బస్టు

భద్రాచలం రోడ్, రైల్వే స్టేషన్,

ఆంధ్రప్రదేశ్

ఉత్తరాది రాష్ట్రాల్లో వరదల ఉధృతి తగ్గుముఖం

అక్నూ, సెప్టెంబరు 11

వరదలలో చిక్కుకున్న వివిధ రాష్ట్రాల పరిస్థితి క్రమంగా మెరుగవుతున్నదని చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్ బాల్లియా జిల్లాలో దాదాపు 1000 గ్రామాలు వరదలకు గురయ్యాయి అలహాబాద్ పట్టణంలో ఇంకా వరదనీరు తగ్గలేదు. రాష్ట్రంలో రు 4 లక్షల వరదబాధితులకు తక్షణ సహాయంక్రింద కేటాయించారు. రాజస్థాన్‌లో పరిస్థితి అదుపులోవుంది ఒరిస్సాలో 4 08 లక్షల ఎకరాల పంటభూమి 846 వేలమంది ప్రజలూ వరదలకు గురయ్యారు. బీహారులో పరిస్థితి కొంత మెరుగు. కమ్యూనిస్టుమంత్రి ఇంద్రదీప్‌సిన్హా వరదప్రాంతాలలో పర్యటించి పచ్చారు 10½ లక్షలు నడవలను కొనటానికిగాని-అద్దెకుగాని ఖర్చు పెట్టారు.

ఉత్తర ప్రదేశ్‌లో వరదలలో చిక్కుకున్న మీర్జాపూర్, హమీర్‌పూర్, బాల్లియా జిల్లాలలోని ప్రజలకు విమానంనుండి ఆహార పదార్థాలను జారవిడుస్తున్నారు. షికోహాగ్ పట్టణాన్ని వరదలు చుట్టుముట్టగా రైల్వేస్టేషన్‌కు ప్రయాణీకులు తమదాకాపోకల్ని నైతిక సడవలలో సాగిస్తున్నారు. బాల్లియా జిల్లాలో 80 వేల ఎకరాలలో పంట నాశనమయింది. మిర్జాపూర్‌ల నుండి వచ్చిన వార్తల ప్రకారం అన్ని నదులూ వరదలతోనే ఉన్నాయి. వరదలవల్ల 790 గ్రామాలు, 125 వేల ఎకరాలలోని పంట, 225 వేల మంది ప్రజలూ నష్టపడ్డారు. 3 గ్రుడ్డు చనిపోయారు. ఈ జిల్లాలో గంగానది వరదలవల్ల మొత్తం వెయ్యిగ్రామాలు నష్టపడ్డాయి.

అలహాబాద్ పట్టణంలో సైనికులు వరద నీటిని సంపులద్వారా తోడివేస్తున్నారు. గత రాత్రి తీవ్రమైన వర్షంకురిసింది. యమున వరదలవల్ల పట్టణంలో పాలాభగం 5 అడుగులతో నీటితో మునిగివుంది. సైనికులు రెండు రక్షక కేంద్రాలను నిర్మించి, సివిల్ అధికారులతోపాటు రక్షణ కార్యక్రమాలలో తోడ్పడుతున్నారు. గంగా, యమునల నీటి మట్టాలు తగ్గినా ఇంకా ప్రమాద స్థాయిని మించే వున్నాయి

రాష్ట్ర రెవిన్యూ మంత్రి వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చి, ఆ ప్రాంతాలలో ముఖ్యమైన ప్రమాదం వరద నీరు నిలిచి పోవటం వల్లనని, రాష్ట్రప్రభుత్వం 4 లక్షల రూపాయలను ఆయా జిల్లాలలోని వరదబాధితులకు తక్షణ సహాయంగా పంచుతుందని తెలియజేశారు

వరదలవల్ల అలహాబాద్‌లో ఇళ్లు కోల్పోయిన పందొమ్మిది స్త్రీ, పురుషులకు తమకు సహాయం చేయవలసిందిగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు ఒక బ్యానర్‌ను జరిపారు.

రాజస్థాన్ వరదల పరిస్థితి

వరదలను తీవ్రంగా గురియైన కామా పట్టణ పరిస్థితి మెరుగవుతున్నదనీ, రాష్ట్రంలో పరిస్థితి అధీనంలో వుందనీ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ప్రకటించారు.

ప్రమాద స్థాయికి కొద్దిగా మాత్రమే తక్కువగా వున్న మోతీ సరస్సు నీటివల్ల భరత్‌పూర్ పట్టణానికి ఇంకా ప్రమాదం తొలగి పోలేదు, అధికారులు ప్రమాదంలేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

ఒరిస్సా వరదల పరిస్థితి

ఒరిస్సాలోని బాలాసోర్, మయూర్‌భంజ్, కటక్, పురీజిల్లాలలో దాదాపు 4.08 లక్షల ఎకరాల పంటభూమి వరదలకు గురయ్యిందని భువనేశ్వర్‌కు చేరిన వార్తలు తెలుపుతున్నాయి. కటక్ జిల్లామినహా మిగతా జిల్లాలలో 846 వేలమంది ప్రజలు వరదలకు గురయ్యారు.

బీహార్ వరదల పరిస్థితి

ఇంద్రదీప్‌సిన్హా ప్రకటన

పాట్నా, సెప్టెంబరు 11

పాట్నా, సహర్సా, కతిహార్, పూర్ణియా జిల్లాలలోని పంట అంతా వాటాను నాశనమయిందని వరద ప్రాంతాలలో పర్యటించి వచ్చిన బీహార్ రెవెన్యూమంత్రి ఇంద్రదీప్ సిన్హా (భారత కమ్యూనిస్టు పార్టీ) తెలియజేశారు. వరదప్రాంతాలలో సకల విధాలైన సహాయ కార్యక్రమాలు జరుగుతున్నాయనీ, పాడయ్యేస్థితిలోనున్న నైతిక పడవలను సమకూర్చామనీ ఆయన తెలియజేశారు. నాట్నాలో గంగ వరద నీటి ప్రవాహం ఇంకా ప్రమాద స్థాయిలో మించే వుంది. బక్సర్‌లో గంగ నీటి మట్టం ఇంకా పెరుగుతున్నది. ఇంతవరకు పడవలను కొంటానికి రు. 6½ లక్షలు, అద్దెలకుగాను రు. 4 లక్షలు ఖర్చు పెట్టామని ఆయన తెలియజేశారు "బీహార్ ప్రజలు ఇదివరకు కరువుతోనూ, ఇప్పుడు వరదలతోనూ బాధపడుతున్నారు"అని ఆయన అన్నారు. బక్సర్ పట్టణంలో ఇంకా వరదనీరు వుంది. జాతీయ రహదారి 31 కి దక్షిణ భాగాలన్నీ దాదాపు గంగనీటితో 'మునిగిపోయాయని' ఆయన అన్నారు.

టెండరు నోటీసు

కృష్ణాజిల్లా ముదినేపల్లి పంచాయతీకి చెందిన ఈదిగువ సుదహరించిన పనులు చేయుటకుగాను సీలువేసిన టెండర్లు సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని 25-9-67 వ తేదీ సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడి అదేరోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. మిగతా విషయము ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

| వ. నెం. | పని వివరము | యస్టిమేట